ప్రభుత్వ పథకాలను చెంచులు వినియోగించుకోవాలి

● డీఎంహెచ్ఓ కొండల్‌రావు, నోడల్ అధికారి రాజ్‌కుమార్

వైద్య శిబిరంలో పాల్గొన్న డీఎంహెచ్ఓ కొండల్‌రావు, నోడల్ అధికారి రాజ్‌కుమార్

తిరుమలగిరి(సాగర్), జనవరి 20: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెంచులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని డీఎంహెచ్ఓ కొండల్‌రావు, నియోజకవర్గ నోడల్ అధికారి రాజ్‌కుమార్ సూచించారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా మండలంలోని నెల్లికల్ గ్రామపంచాయతీ పరిధిలో గల చెంచువానితండాలో శనివారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించారు. గ్రామంలో వంద మందికి అన్నిరకాల వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డీఎంహెచ్ఓ తెలిపారు. నిడమనూరు, పెద్దవూర, హాలియా మండలాల వైద్య సిబ్బంది శిబిరంలో పాల్గొని చెంచులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో నెల్లికల్ ఎంపీటీసీ సుజాత పాండునాయక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేయాలి

● మంత్రి వెంకట్‌రెడ్డికి వివిధ పార్టీల నాయకుల వినతి


దేవరకొండ జిల్లా ఏర్పాటు చేయాలని మంత్రి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

కొండమల్లేపల్లి, జనవరి 20 : దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతావత్ లాలూ నాయక్ ఆధ్వర్యంలో శనివారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా లాలూనాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని డిండి, కంబాలపల్లి, పెద్దగట్టు, లంబాపూర్, రేకులగడ్డ ప్రాంత ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే దాదాపు 150 కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తుందని పేర్కొన్నారు. దేవరకొండను జిల్లాగా ఏర్పాటు చేయడంతో పాటు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన వెంట తెలంగాణ తొలిదశ ఉద్యమ కారుడు వనం చంద్రమౌళి, నాయకులు ముదిగొండ మల్లేశ్, కామేపల్లి కొండల్, బాణావత్ రవి కుమార్ ఉన్నారు.

ఆలయాల్లో స్వచ్ఛ తీర్థ క్షేత్ర అభియాన్

పానగల్ వేంకటేశ్వర ఆలయాన్ని శుభ్రం చేస్తున్న బీజేపీ నాయకులు

రామగిరి, జవవరి 20 : నల్లగొండ జిల్లా కేంద్రంలోని పానగల్ వేంకటేశ్వర ఆలయంలో శనివారం బీజేపీ ఆధ్వర్యంలో స్వచ్ఛ తీర్థ క్షేత్ర అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూకల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఆలయాన్ని శుభ్రం చేశారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ దాయం భూపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి, నాయకులు పెరిక మునికుమార్, మహేశ్, వెంకన్న, శ్రీకాంత్, నాగరాజు పాల్గొన్నారు.

నంబర్ ప్లేట్లు లేని బైక్‌లు సీజ్

పోలీసులు సీజ్ చేసిన బైక్‌లు

హాలియా, జనవరి 20 : హాలియా సీఐ గాంధీనాయక్ ఆధ్వర్యంలో ఎస్ఐ శోభన్‌బాబు శనివారం మున్సిపాలిటీ కేంద్రంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేటు లేని 15 బైక్‌లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపితే చర్యతప్పవహని హెచ్చరించారు. కోరారు.సీఐ వెంట ఎస్ఐ శోభన్‌బాబు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేత

క్రీడా సామగ్రి అందిస్తున్న నర్సింహ

నిడమనూరు, జనవరి 20 : స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు ఫ్రెండ్స్ యూత్ క్లబ్ గౌరవాధ్యక్షుడు రుద్రాక్షి నర్సింహ ఆధ్వర్యంలో శనివారం క్రీడా సామగ్రిని అందించారు. ప్రధానోపాధ్యాయుడు నర్సిరెడ్డి, నాయకులు జన్నపాల రమేశ్, ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్యక్షుడు అఖిల్ కుమార్ పాల్గొన్నారు.

ఓటరు నమోదు శిబిరాలను వినియోగించుకోవాలి

● కలెక్టర్ హరిచందన

నల్లగొండలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదు శిబిరాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ హరిచందన

మునుగోడు : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో ఓటరు నమోదు కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఆర్డీఓ దామోదర్‌రావు

నల్లగొండ, జనవరి 20: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ దాసరి హరిచందన అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని ప్రగతి జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలు 116, 117, కాకతీయ డిగ్రీ కళాశాలలో 115 పోలింగ్ కేంద్రంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు ఈ నెల 20, 21 తేదీల్లో జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 18 సంవత్సలు నిండిన యువతీ, యువకులను ఓటర్లుగా నమోదుచేయాలని అధికారులను ఆదేశించారు. దాంతో పాటు ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులకు కూడా అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి ఓటర్లను చైతన్యవంతులను చేయాలని సూచించారు. ఆమె వెంట ఆర్డీఓ రవి, తాసీల్దార్ శ్రీనివాస్, బీఎల్ఓలు ఉన్నారు.

ఓటరు నమోదును పకడ్బందీగా చేపట్టాలి

అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

నార్కట్‌పల్లి : ఓటరు నమోదుతో పాటు జాబితాలో సవరణలను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదేశించారు. శనివారం మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, నార్కట్‌పల్లి, మాధఎ డవల్లి గ్రామాల్లో చేపట్టిన ప్రత్యేక క్యాంపెయిన్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు నమోదు ప్రాముఖ్యతను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ నెల 6న విడుదలైన ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాలు, ఫిర్యాదులకు 22 వరకు అవకాశం ఉన్నట్లు చెప్పారు. ఆయన వెంట ఎంపీడీఓ యాదగిరి, తాసీల్దార్ పద్మ, బూత్‌లెవల్ అధికారులు ఉన్నారు.

ఓటరు నమోదు క్యాంపెయిన్‌ను వినియోగించుకోవాలి : ఆర్డీఓ

మునుగోడు : ఓటరు నమోదు కోసం రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న ప్రత్యేక క్యాంపెయిన్‌ను వినియోగించుకోవాలని చండూరు ఆర్డీఓ కె.దామోదర్‌రావు సూచించారు. మండల కేంద్రంలోని 156, 157, 158, 159, 160, 163తో పాటు సింగారంలోని 133 పోలింగ్‌బూత్‌లను శనివారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కొత్త వారి ఓటు హక్కు నమోదుతో పాటు గ్రామాల్లో లేకుండా పోయిన వారు, మృతి చెందిన వారి వివరాలను సేకరించి వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగించాలని బీఎల్ఓలకు సూచించారు. ఆయన వెంట తాసీల్దార్ నరేందర్, డీటీ నేలపట్ల నరేశ్, ఆర్ఐ నాగరాజు, సీనియర్ అస్టింట్ ప్రసాద్‌రెడ్డి, బీఎల్ఓలు ఉన్నారు.

26న కలెక్టరేట్ వద్ద నిరసన

● ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మట్టయ్య

మిర్యాలగూడ రూరల్, జనవరి 20 : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 26న జిల్లా కట్టరేట్ వద్ద ట్రాక్టర్లతో నిరసన ర్యాలీ చేపట్టనున్నట్లు ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యాదర్శివర్గ సభ్యుడు వస్కుల మట్టయ్య తెలిపారు. శనివారం మండలంలోని యాద్గార్‌పల్లిలో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఎరువులు, విత్తనాలపై సబ్సిడీ ఎత్తివేయడం వల్ల ఎరువుల ధరలు రెట్టింపయ్యాయన్నారు. దాంతో రైతులపై భారం పడుతుందని పేర్కొన్నారు. 10 సంవత్సరాల బీజేపీ పాలనలో పేదరింకం పెరిగి 80 కోట్ల మంది దారిద్య రేఖకు దిగువన మగ్గుతున్నారని తెలిపారు. నిరసన కార్యక్రమంలో రైతులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ధీరావత్ మోహన్ నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంసీపీఐయూ జిల్లా కార్యదర్శి సైదమ్మ, నాయకులు కాశి, గోపి, కిరణ్, వీరన్న, జ్యోతి, ఆశీర్వాదం, భరత్ పాల్గొన్నారు.

నేడు జిల్లా కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

నల్లగొండ సిటీ, జనవరి 20 : విద్యుత్ లైన్ల మరమ్మతుల నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని పలు కాలనీల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని ఏడీఈ శంకరయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెంకటరమణ కాలనీ, ఎస్ఎల్‌బీసీ, మూర్తినగర్, మధురాపురి కాలనీ, సాయినందన కాలనీలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

ఫిబ్రవరి 5, 6న పార్లమెంట్ వద్ద ధర్నా

● బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నీల వెంకటేశ్

మీడియాతో మాట్లాడుతున్న బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్

నల్లగొండ రూరల్, జనవరి 20 : బీసీ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని, జనగణలో భాగంగా కులగణన చేయాలని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వచ్చేనెల 5,6 తేదీల్లో పార్లమెంట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షుడు నీల వెంకటేశ్ తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ధర్నాలో బీసీ యువజనులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, నాయకులు గుండు వెంటేశ్వర్లు, బక్క తట్ల వెంకన్న, దుర్గా, కీర్తి, కృష్ణ, వీరేషం, లలిత, సతీశ్, సదానంద్, మచ్చగిరి శివ, కల్లూరి రమణ పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐలో శిశు విహార్

ప్రారంభించిన సంస్థ జనరల్ మేనేజర్ రాజు

ఎఫ్‌సీఐలో శిశు విహార్‌ను ప్రారంభిస్తున్న సంస్థ జనరల్ మేనేజర్ రాజు

నల్లగొండ, జనవరి 20 : ఉద్యోగుల సంక్షేమానికి భారత ఆహార సంస్థ అత్యంత ప్రాధాన్యం ఇస్తుందని ఆ సంస్థ రాష్ట్ర జనరల్ మేనేజర్ జీఎన్ రాజు అన్నారు. శనివారం భారత ఆహార సంస్థ(ఎఫ్‌సీఐ)జిల్లా కార్యాలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన క్రెచే(శిశు విహార్)ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రసూతి ప్రయోజన చట్టం-1961 ప్రకారం ఆయా కార్యాలయాల్లో ఉద్యోగుల పిల్లల సంరక్షణకు శిశు విహార్‌ను ఏర్పాటు చేయాలని, ఈ విషయమై రాష్ట్ర వ్యాప్తంగా సంస్థ కార్యాలయాల్లో పనులు చురుగ్గా జరగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ డివిజనల్ మేనేజర్ సుశీల్‌కుమార్ సింగ్, క్వాలిటీ కంట్రోల్ ఏజీఎం రతిశ్ చంద్రన్, ప్రసాద్, రఘుపతి, రవికుమార్, కృష్ణ వేణి, సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

మిర్యాలగూడ రూరల్, జనవరి 20 : మండలంలోని జప్తివీరప్పగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మాజీ ఎంపీపీ పెలప్రోలు తిరుపతమ్మ శనివారం ప్లేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్ కాంప్లెక్స్ హెచ్ఎం సాంబశివరావు, హెచ్ ఎం అనంతరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ రాంబాబు, వెంకన్న, శ్రావణి, కవిత, యాదయ్య, పెంటమ్మ, రాణి, పరమేశ్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

మిర్యాలగూడ రూరల్, జనవరి 20 : మండలంలోని జప్తివీరప్పగూడేనికి చెందిన కుంటిగొర్ల రమేశ్ ఇటీవల మృతి చెందాడు. గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు వంకాయలపాటి రత్నకుమారీచలపతి రావు శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జిందాల్, మాజీ సర్పంచ్ వెంకటయ్య, నాయకులు పేలపోలు సైదయ్య, శ్రీనావాస్, మారం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మొల్కపట్నంలో..

వేములపల్లి : మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన బొల్లేపల్లి మల్లయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు అందించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పేరెల్లి నగేశ్ రూ.5వేలు, కంఠ మహేశ్వరస్వామి గౌఢ సంఘం ఆధ్వర్యంలో రూ.10వేలు అందించారు. ఉప సర్పంచ్ రెమడాల కరుణాకర్, మాజీ సర్పంచ్ పందుల జానకీరాములు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష

నీలగిరి, జనవరి 20 : మద్యం సేవించి వాహనాలు నడిపిన 34 మందిని పట్టుకొని శనివారం కోర్టులో హాజరు పర్చగా జడ్జి జైలుశిక్ష, జరిమానా విధించినట్లు నల్లగొండ ట్రాఫిక్ సీఐ డానియల్ కుమార్ తెలిపారు. ఒకరికి ఐదురోజులు, మరొకరికి రెండు రోజులు, నలుగురుకి ఒక రోజు జైలు శిక్ష విధించగా.. మిగిలిన 28 మందికి కలిపి రూ. 30 వేల జరిమానా విధించినట్లు వివరించారు. అనంతరం వారికి ట్రాఫిక్ ట్రైనింగ్ సెంటర్‌లో అవగాహన కల్పించారు.

ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి : తాసీల్దార్

సమావేశంలో మాట్లాడుతున్న తాసీల్దార్ తిరుపతయ్య

డిండి, జనవరి 20 : ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని తాసీల్దార్ తిరుపతయ్య సూచించారు. శనివారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, ప్రైమరీ స్కూల్, కస్తూర్బా పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బేటీ బచాఓ, బేటీ పడాఓ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఆడపిల్లలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా ప్రభుత్వం అన్ని వసతులు కల్పిస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆడపిల్లలపై లింగవివక్ష లేకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పెంటావతి, సత్యనారాయణ, కస్తూర్బా ప్రిన్సిపాల్ లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

లింగ వివక్షను రూపుమాపాలి

హాలియా /తిరుమలగిరి(సాగర్) : సమాజంలో లింగవివక్ష రూపుమాపేందుకు అందరూ కృషి చేయాలని ఐసీడీఎస్ సీడీపీఓ గంధం పద్మావతి కోరారు. శనివారం హాలియాలోని ప్రభుత్వ గురుకుల పాఠశాల, తిరుమలగిరి(సాగర్) మండల కేంద్రంలోగల మహిళా సమాఖ్య భవనంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బేటీ బచాఓ, బేటీ పడావో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు, బాలికలు తీసుకోవాల్సిన పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసీడీపీఓ సువర్ణ, రమాదేవి, గురుకులం ప్రిన్సిపాల్ సంధ్య, ఏపీఎం లక్ష్మీనారాయణ, క్లస్టర్ కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేసులు పెండిగ్ లేకుండా చూడాలి : డీఎస్పీ

కనగల్ పోలీస్‌స్టేషన్‌లో రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

నల్లగొండ సిటీ, జనవరి 20 : పోలీస్ స్టేషన్‌లో కేసులు పెండింగ్ లేకుండా చూడాలని డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి ఆదేశించారు. శనివారం కనగల్ పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించి సిబ్బందితో పరేడ్ చేయించారు. అనంతరం స్టేషన్‌లోని పలు రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివిల్ తగాదాల్లో పోలీసులు జోక్యం చేసుకోవద్దని సూచించారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట సీఐ వెంకటయ్య, ఎస్ఐ రామకృష్ణ, ఏఎస్ఐ నర్సింహారెడ్డి, సిబ్బంది ఉన్నారు.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశానికి దరఖాస్తులు

నీలగిరి, జనవరి 20 : మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల-1 ఎస్ఎల్‌బీసీలో వచ్చే విద్యా సంవత్సరానికి 5వ తరగతిలో ప్రవేశానికి వచ్చేనెల 6లోగా దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని కులాలు, మతాలకు చెందిన విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని, ముందుగా వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగలవారు www. tmreis telangana. gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9989924972, 9666533341ను సంప్రదించాలని సూచించారు.

మైనార్టీ గురుకుల కళాశాలలో..

నీలగిరి, జనవరి 20 : నల్లగొండ పట్టణంలోని మైనార్టీ జూనియర్ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ షాహిన్ అస్మా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా www.tmreis telangana.cgg.gov.in, మొబైల్ యాప్ TMREIS ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో 40 సీట్ల చొప్పున ఉన్నాయని, ఇందులో 30 సీట్లు మైనార్టీ విద్యార్థులకు 10 సీట్లు నాన్ మైనార్టీ విద్యార్థులకు కేటాయించినట్లు తెలిపారు. వివరాలకు సెల్ 9160730239, 7207998960 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

శాలిగౌరారం, జనవరి 20 : మండలంలోని గురజాల గ్రామంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో శనివారం వృద్ధులు, వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ జిల్లా జీఎస్టీ కోఆర్డినేటర్ జిల్లా దశరథ, సర్పంచ్ గుండా శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు మారం వేణుగోపాల్‌రెడ్డి, క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ బుడిగె శ్రీనివాస్, మాజీ జోనల్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి, క్లబ్ కార్యదర్శి బచ్చు ఆంజనేయులు, మురళీధర్‌రెడ్డి, కృష్ణయ్య, మూడ రమేశ్, గూని గంగరాములు ఉన్నారు.

'దళితబంధు పథకాన్ని కొనసాగించాలి'

మర్రిగూడ, జనవరి 20 : దళితుల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన దళితబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలని నామాపురం ఎంపీటీసీ ఊరిపక్క సరితానగేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దళితబంధు పథకంలో భాగంగా రెండు దఫాలుగా అనేక దళిత కుటుంబాలకు జీవనోపాధిని కల్పించారని పేర్కొన్నారు. ఈ పథకం ద్వారా రెండో విడుత లబ్ధిదారులుగా ఎంపికైన వారికి ప్రస్తుత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వారికి నిధులు అందించి ఆదుకోవాలని కోరారు.

గణతంత్ర దినోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

● అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్

నల్లగొండ, జనవరి 20: ఈ నెల 26న గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్(రెవెన్యూ) జె. శ్రీనివాస్‌తో కలిసి ఆయా శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో సీటింగ్, వేదిక ఏర్పాటు చేయాలని అర్‌డీఓను ఆదేశించారు. మైదానంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. పోలీస్ శాఖచే గౌరవ వందనం, బందోబస్తు, ప్రభుత్వ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ వివిధ శాఖల శకటాలు, స్టాళ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో ఆర్డీఓ రవి, జడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్‌రెడ్డి, డీఆర్డీఓ కాళిందిని పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు చెర్కుపల్లి విద్యార్థులు

డిండి, జనవరి 20 : ఈ నెల 24 నుంచి 28 వరకు జార్ఖండ్‌లో జరుగనున్న జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు మండలంలోని చెర్కుపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఆర్.నితిన్, ఎన్.నిఖిల్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అడపాల రాంరెడ్డి తెలిపారు. శనివారం విద్యార్థులను పీఈటీలు లెనిన్‌బాబు, ఉపాధ్యాయులు అభినందించారు.

బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి అవయవాల దానం

దుర్గయ్య(ఫైల్)

శాలిగౌరారం, జనవరి 20 : తాను చనిపోతూ నలుగురికి ఉపయోగపడేలా అవయవాలు దానం చేసిన సంఘటన మండలంలోని ఇటకులపహాడ్‌లో శనివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అల్లి దుర్గయ్య(53) మూడ్రోజుల క్రితం బీపీ పెరిగి కండ్లు తిరిగి పడిపోయాడు. దాంతో కుటుంబ సభ్యులు దుర్గయ్యను హైదరాబాద్‌లోని కామినేని దవాఖానకు తరలించారు. వైద్యులు పరీక్షలు చేసి బ్రెయిన్‌డెడ్ అయినట్లు ధ్రువీకరించడంతో కుటుంబ సభ్యులు దుర్గయ్య అవయవాలు దానం చేయాలని నిర్ణయించారు. లివర్, కండ్లను దానం చేసేందుకు ముందుకొచ్చారు. వెంటనే జీవన్ దాన్ ఫౌండేషన్‌కు సమాచారం ఇచ్చి అవయవాలు దానం చేసినట్లు తెలిపారు.

ఒలంపియాడ్‌లో నకిరేకల్ విద్యార్థుల ప్రతిభ

నకిరేకల్ : ప్రతిభ కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న ఎస్పీఆర్ పాఠశాల నిర్వాహకులు

నకిరేకల్, జనవరి 20 : నేషనల్ సైన్స్ ఒలంపియాడ్(ఎన్ఎస్ఓ), ఇంటర్నేషనల్ మ్యాథ్స్ ఒలంపియాడ్ (ఐఎంఓ) పరీక్షల్లో స్థానిక ఎస్పీఆర్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల కరస్పాండెంట్ కన్నయ్యగౌడ్ తెలిపారు. మొత్తం 17 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించి ఫైనల్ లెవల్‌కు అర్హత సాధించినట్లు తెలిపారు. మరో 40 మందికి సర్టిఫికెట్స్ అందుకున్నట్లు పేర్కొన్నారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, విజనరీ శ్రీపతిరెడ్డి, అకడమిక్ డైరెక్టర్ సుందరి శివరామకృష్ణ, ఉపాధ్యాయులు అభినందించారు.

ఆటో చోరీ కేసులో వ్యక్తి అరెస్ట్

కొండమల్లేపల్లి, జనవరి 20 : ఆటో చోరీ కేసులో నిందితుడిని అరెస్ట్ చేసి శనివారం రిమాండ్‌కు పంపినట్లు సీఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. కేసుకు సంబంధించి ఆయన తెలిపిన వివరాలు.. మండల కేంద్రంలోని వెంకటేశ్వర కాలనీకి చెందిన ముడావత్ సుక్యా నాయక్ ఈ నెల 16న రాత్రి తన ఆటోను ఇంటి ముందు నిలిపి ఇంట్లో నిద్రించాడు. మరుసటి రోజు తెల్లవారు జామున లేచి చూడగా ఆటో కనిపించలేదు. ఈ విషయమై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శనివారం సాయంత్రం మండంలోని కోల్‌ముంతల్ పహాడ్ స్టేజీ వద్ద పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా రంగారెడ్డి జిల్లా ఆమనగల్లుకు చెందిన కొప్పుల మహేశ్ ఆటోతో సహా పట్టుబడ్డాడు. ఆటోను స్వాధీనం చేసుకొని నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. ఆయన వెంట ఎస్ఐ వీరబాబు, సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, ప